## కనకధారా సీడ్స్ వారి అద్భుత సృష్టి
## ఎర్ర బంగారం కేడీఎస్ 3341




3లో


నేటి దినపత్రిక
# సూర్య
www.suryatelugudaily.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, మహబాద్, భూపాలపల్లి, ములుగు, జనగామ
గురువారం | 25 | జనవరి | 2024 | పేజీలు : 10




## గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటుకు
# త్వరితగతిన కొనసాగుతున్న అడుగులు

**337 ఎకరాల స్థలాన్ని ట్రైబల్ వెల్ఫేర్ శాఖకు బదలాయించిన రెవెన్యూ అధికారులు**



గిరిజన విశ్వవిద్యాలయ స్థల పరిశీలన: గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి డా. ఎ. శరత్

ములుగు, సూర్య ప్రతినిధి జనవరి 24 (మేజర్ న్యూస్): జిల్లా కేంద్రంలో గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటుకు అడుగులు ముందుకు పడుతున్నాయి. బుధవారం గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి శరత్ పలు ఉన్నత అధికారులతో కలిసి విశ్వవిద్యాలయం స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా గిరిజన విశ్వవిద్యాలయ ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి డా. ఎ. శరత్ తెలిపారు. బుధవారం గిరిజన సౌక్షేమ శాఖ కార్యదర్శి డా ఎ.శరత్, డిప్యూటీ రిజిస్ట్రార్ (ఎస్టేట్) అభిషేక్

మిగతా 2లో..



## మేడారం మహా జాతర పనులన్నీ
# నాసిరకం

- అంచనాలు పెంచి అందినకాడికి దోపిడీ
- కొరవడిన అధికారుల పర్యవేక్షణ లోపం
- ములుగు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బడే నాగజ్యోతి

తాడ్వాయి జనవరి 24మేజర్ న్యూస్ సూర్య: మేడారం మహా జాతరఅభివృద్ధి పనులున్ని నసీరకంగా ఉన్నాయని ములుగు జిల్లా జడ్పీ చైర్ పర్సన్ నాగజ్యోతి అన్నారు. బిఆర్ఎస్ నాయకులతో కలిసి మేడారం అభివృద్ధి పనులను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా నాగజ్యోతి మాట్లాడుతూప్రతి పక్షంలో ఉన్నప్పుడు మేడారం జాతర

మిగతా 4లో..



## పరిపాలన వికేంద్రీకరణ ద్వారా
# మెరుగైన ఫలితాలు

- ప్రతి వారం మండల స్థాయిలో తనిఖీలు నిర్వహించాలి
- సౌకర్యాల కల్పన ప్రతిపాదనలు సమర్పించాలి
- జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

భూపాలపల్లి, సూర్య ప్రతినిధి జనవరి 24 మేజర్ న్యూస్: పరిపాలన వికేంద్రీకరణ ద్వారా మెరుగైన ఫలితాలు సాధిస్తామని, ఆ దిశగా మండల స్థాయిలో అంగన్ వాడి కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలు, హాస్టళ్లు, ఆసుపత్రులను తనిఖీ చేసి పనితీరు మెలుగుపర్చాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పరిపాలన వికేంద్రీకరణ ద్వారా మెరుగైన ఫలితాల సాధన పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ పరిపాలన వికేంద్రీకరణ ద్వారా మెరుగైన ఫలితాల సాధన దిశగా అడుగులు వేయడం జరుగుతుందని అన్నారు. ప్రతి వారం

మిగతా 2లో..

### పరిపాలన వికేంద్రీకరణ ద్వారా

# మెరుగైన ఫలితాలు

మొదటి పేజీ తరువాయి..

జిల్లాలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సబ్ సెంటర్ , ప్రభుత్వ హాస్టల్లో, రెసిడెన్షియల్ పాఠశాలలో, వెటర్నరీ హెల్త్ సెంటర్ లను రెగ్యులర్ గా తనిఖీ చేయాలని అన్నారు. జిల్లాలోని మండల ప్రత్యేక అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు తహసిల్దార్ లు , మండల పంచాయతీ అధికారులు, ఏపిఓ లు, ఏపిఎం, ఎంపి ఓలు, ఐకేపి సిసి, ఎఈఓ, పంచాయతి కార్యదర్శిలు, అంగన్వాడి సూపర్వైజర్లు సిబ్బంది ద్వారా తనిఖీలు నిర్వహించి పనితీరు మెరుగుపరిచే దిశగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. జిల్లాలో 644 అంగన్ వాడి కేంద్రాలు ఉన్నాయని, వీటికి కుర్చీలు, గుడ్లు పెట్టేందుకు ర్యాకు లు అందించామని కలెక్టర్ తెలిపారు. అంగన్ వాడి కేంద్రాల తనిఖీ సమయంలో తల్లి బిడ్డల ఆరోగ్య అంశాలు, పౌష్టికాహారం పంపిణీ అంశాలను పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలల తనిఖీ చేసే సమయంలో ఉపాధ్యాయులు సకాలంలో హాజరవుతున్నారో లేదో , మధ్యాహ్న భోజన నాణ్యత పరిశీలించాలని అన్నారు. హాస్టల్లో రెసిడెన్షియల్ పాఠశాలలో అందించే భోజనం ఏర్పాట్లు అక్కడ విద్యార్థులకు ఉన్న వసతులు పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు.మండల స్థాయి సమస్యలు పరిష్కరించుకునేందుకు అవసరమైన సదుపాయాలు కల్పన కోసం ప్రతిపాదనలు సమర్పిస్తే కలెక్టరేట్ వద్ద ఉన్న నిధుల నుంచి మంజూరు చేయడం జరుగుతుందని ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, మండల ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దేశ రాజధానిలో

## చాకలి ఐలమ్మ పోరాట పతాక

**ప్రజాస్వామ్య ఉద్యమ స్ఫూర్తికి ప్రతీక చాకలి ఐలమ్మ**

**గణతంత్ర వేడుకల్లో తొలిసారి పాలకుర్తి ఖ్యాతి**

**కళాకారుల బృందానికి డిపిఆర్వో రాజేంద్రప్రసాద్ ప్రాతినిధ్యం**



పాలకుర్తి,జనవరి24 (మేజర్ న్యూస్ సూర్య ): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చోరువతో న్యూ ఢిల్లీ రిపబ్లిక్ డే వేడుకల సందర్భంగా తెలంగాణ శకటం ప్రదర్శనకు అవకాశం దొరకడం గర్వ కారణంగా ఉందని జనగామ జిల్లా పౌర సంబంధాల అధికారి, (డిపిఆర్ఓ) పి.రాజేంద్రప్రసాద్ అన్నారు. నిరంకుశ రాజరిక ఫ్యూడల్ వ్యవస్థలకు వ్యతిరేకంగా పోరాడిన కొమురం భీం, రాంజీ గోండు, చాకలి ఐలమ్మ, ల స్వయం పాలన ప్రజాస్వామ్య ఉద్యమ స్ఫూర్తి తో థిమ్ రూపొందించడం చాలా ఆనందంగా ఉందన్నారు. అందులోని కళాకారుల బృందంకు ప్రాతినిధ్యం వహించే అవకాశం రావడం తెలంగాణ వీరనారి పోరాటాల పురిటి గడ్డ పాలకుర్తి బిడ్డ చాకలి ఐలమ్మ జనగామ జిల్లా వాస్తవ్యురాలు కావడం జిల్లా కళాకారులకు తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు గౌరవప్రదంగా ఉందని కొనియాడారు.



### గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటుకు

# త్వరితగతిన కొనసాగుతున్న అడుగులు



మొదటి పేజీ తరువాయి..

కుమార్, రిజిస్టర్ కేంద్రీయ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ దేవీఏష్ నిగమ్ లతో కలిసి జిల్లా కేంద్రంలోని గట్టమ్మ దేవాలయం ఎదురుగా కేటాయించిన ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఐటిడిఎ పిఓ అంకిత్ జిల్లా కేంద్రంలో దేశంలోనే ప్రతిష్టాత్మకమైన గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటుకు హైదరాబాద్ నుండి విచ్చేసిన కార్యదర్శి, రిజిస్ట్రార్ లకు మ్యాప్ చూపించి, వివరాలను తెలియపరిచారు. ఈ సందర్భంగా కార్యదర్శి మాట్లాడుతూ గిరిజన యూనివర్సిటీ కోసం మొత్తం 337 ఎకరాల స్థలాన్ని సేకరించడం జరిగిందని, సంబంధిత స్థలాన్ని రెవెన్యూ అధికారులు ట్రైబల్ వెల్ఫేర్ శాఖకు బదలాయింపు చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఈ సంవత్సరం యూనివర్సిటీ ఏర్పాటులో భాగంగా తాత్కాలిక తరగతుల నిర్వహణ కోసం ములుగు మండలం లోని ట్రైబల్ యూత్ ట్రైనింగ్ సెంటర్ జాకారంలో తరగతులను ప్రారంభించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్ కళ్యాణ్ రెడ్డి, ఆర్డిఓ కే. సత్యపాల్ రెడ్డి, ఏఈ



సిపిడబ్ల్యూడి జె. నవీన్ ములుగు తహసీల్దార్ విజయభాస్కర్, సర్వేయర్ తదితరులు పాల్గొన్నారు.

# అగ్రంపాడు జాతర పర్యవేక్షణలో వరంగల్ సిపి

**భారీ బందోబస్తు ఏర్పాట్లకు చర్యలు**

**సమ్మక్క సారలమ్మలకు ప్రత్యేక పూజలు**

**నిర్వహించిన సిపి అంబర్ కిషోర్ ఝా**

ఆత్మకూర్ జనవరి 24 ,(సూర్య న్యూస్): అగ్రంపాడ్ సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పరిశీలించారు. బుధవారం ఉదయం అగ్రంపాడ్ సమ్మ క్క సారలమ్మ గద్దెల వద్దకు చేరుకున్న వరంగల్ పోలీస్ కమిషనర్ ను ఆలయ అధికారులు, పూజలు ఘనస్వాగతం పలుకగా ఇరువురు అమ్మవార్ల గద్దెల వద్ద పోలీస్ కమిషనర్ ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం జాతర సంబందించి పోలీస్ బందోబస్తు ఏర్పాట్లను పోలీస్ కమిషనర్ పరిశీలించందంతో పాటు వాహన పార్కింగ్, క్యూ లైన్లు, పోలీస్ సిబ్బంది వసతులకు కంట్రోల్ రూం ఏర్పాట్లపై పోలీస్ కమిషనర్ సంబందిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.

**గుడెప్పాడు క్రాస్ రోడ్డు పరిశీలించిన సిపి**

ఫిబ్రవరి నెలలో జరగబోయే మేడారం మహా జాతర పురస్కరిం చుకొని గుడెప్పాడు మీదుగా కొనసాగే వాహనాలు రాకపోకలను ఎలాంటి





అంతరాయము కలగకుండా తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులతో పాటు ట్రైనీ ఐ.పి.ఎస్ శుభం నాగ్ కు సూచనలు, సలహాలను అందజేశారు.

**బాధితులకు సత్వరమే న్యాయం చేయాలి**
**పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

పోలీస్ స్టేషన్ వచ్చి ఫిర్యాదులు అందజేసే పిర్యాదులపై స్టేషన్ అధికారులు తక్షణమే స్పందించి బాధితులకు సత్వరమే న్యాయం చేయాలని పోలీస్ కమిషనర్ తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనర్ బుధవారం ఆత్మకూరు పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా రీసెప్షన్, కమాండ్ కంట్రోల్ రూం తో స్టేషన్ లోని వివిధ విభాగాల్లో అధికారులు, సిబ్బంది పనితీరును పోలీస్ కమిషనర్ ఆరా తీయడంతో పాటు, పలు సూచనలు చేశారు. ఈ తనిఖీల్లో ట్రైనీ ఐ. పి. ఎస్ శుభం నాగ్, ఆత్మకూర్ ఇన్స్ స్పెక్టర్ రవిరాజ్, యం. ఆర్. ఓ జగన్ మోహన్, ఇ. ఓ శేషగిరి పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# కనకధారా సీడ్స్ వారి అద్భుత సృష్టి ఎర్ర బంగారం కేడీఎస్ 3341

వాజేడు మేజర్ న్యూస్ సూర్య జనవరి( 24): ములుగు జిల్లా వాజేడు మండలం గుమ్మడిదొడ్డి గ్రామ సమీపంలో జగన్నాధపురం గ్రామానికి చెందిన బుల్లె సంజీవ్ అనే రైతు పొలం నందు కనకధారా సీడ్స్ 3341 అనే మిరప రకాన్ని వేయగా అది అద్భుతంగా ఉండడంతో రైతు బుల్లె సంజీవ కంపెనీ ప్రతినిధి కనకధారా సీడ్స్ సేల్స్ ఆఫీసర్ గోపి చందు విషయం తెలుపగా పంట పొలాన్ని చూసి అద్భుతంగా ఉండడంతో ఇది రైతు ప్రదక్షణ క్షేత్రం పెడదామని గోపి రైతు సంజీవను అడగడంతో చాలా సంతోషం ఇలాంటి మేలైన నాణ్యమైన అద్భుతమైన రకాన్ని రైతులకు చేరవేసే కోణంలో నా వంతు బాధ్యత కూడా వహిస్తానని రైతు చెప్పడంతో సంతోషంతో రైతు ప్రదక్షణ క్షేత్రం ఏర్పాటు చేయడం జరిగింది ఈ రైతు ప్రదక్షణ క్షేత్రంలో సుమారుగా 180 నుంచి 200 పైచీలకు రైతులు రాగా వచ్చిన ప్రతి రైతు అద్భుతంగా ఉందని దగ్గర దగ్గర గనుకులతో చిక్కటి క్రాప్ తో సుమారుగా నాలుగున్నర ఫీట్ల హైట్ ఒక్కొక్క చెట్టుకు మూడు నుండి నాలుగు కేజీల మిర్చి ఉంటుందని దీనికి ఎలాంటి తెగుళ్ల లేకుండా నల్లిని తట్టుకొని చాలా బాగా ఉందని అధికపూతతో మంచి కలరు నాణ్యత






కలిగి ఎలాంటి తెగులు లేకుండా ఉందని ప్రతి ఒక్క రైతు అనడం జరిగింది ,ఇంత అద్భుతంగా పంటను పండించిన రైతుకు రైతుల సమక్షంలో సన్మానం చేయడం జరిగింది, కనకధారా సీడ్ వారి డబల్ త్రి ఫోర్ వన్ రకాన్ని చూడడానికి సబ్ డీలర్స్ నలుగురు రావడం జరిగింది , కనకధారా సీడ్స్ రీజినల్ మేనేజర్ ఎర్రబెల్లి రవి కుమార్ మాట్లాడుతూ నూతన వంగడాలను రైతులకు అందించడంలో కనకధారా సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ రైతు సోదరులకు ఎల్లప్పుడూ ముందు ఉంటుందని ఈ కార్యక్రమం ద్వారా వివరించడం జరిగింది, ఈ కార్యక్రమంలో కనకధారా సీడ్స్ రీజినల్ మేనేజర్ ఎర్రవెల్లి రవికుమార్ ,డీలర్ ఆంజనేయులు, ఉమ్మడి వరంగల్ జిల్లా డిస్ట్రిబ్యూటర్ కార్తికేయ సీడ్స్ యజమాని కొట్టం కుమార్ రెడ్డి, సేల్స్ ఆఫీసర్ గోపీచంద్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు,



# యోగ లింగేశ్వర స్వామి ఆలయాన్ని ప్రభుత్వం అభివృద్ధి చేయాలి

### ఆలయ విశిష్టతను భావితరాలకు అందించాలి

### గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి డా,,చిర్రా రాజు గౌడ్

### ఆలయంలో ప్రత్యేక పూజలు

హనుమకొండ టౌన్(హసన్ పర్తి) జనవరి 24 మేజర్ న్యూస్ సూర్య: హసన్ పర్తి మండలంలోని మడిపల్లి గ్రామ శివారు గుట్టపైన కొలువైన యోగ లింగేశ్వర స్వామి దేవాలయాన్ని ప్రభుత్వం అభివృద్ధి చేయాలని గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి డా,,చిర్రా రాజు గౌడ్ఞఅన్నారు. బుధవారం ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడుతూ గత 2000 సంవత్సరాల క్రితం అతి పురాతనమైన ఈ ఆలయం గుట్టపైన ఒక గుహలో యోగ లింగేశ్వ స్వామిని కాకతీయులు ప్రతిష్టించడం జరిగిందని, ఆ కాలంలోనే గుట్ట చుట్టూ గిరి ప్రదక్షిణ చేయడానికి సుమారు 50 ఎకరాలు గుట్ట చుట్టూ స్థలం ఉండేదని ఆయన తెలిపారు. ఈ ఆలయన్ని ప్రభుత్వం పట్టించుకోక పోవడం వల్ల ఇన్నాళ్లు దూప దీప నైవేద్యాలు లేక మరుగున పడిందని చుట్టుపక్కల కొందరు వ్యక్తులు భూకబ్జాదారులు ఆక్రమించుకోవాలని చూస్తుంటే అదే గ్రామానికి చెందిన చింతలపాని వేణుగోపాల్ రెడ్డి వారి మిత్రుల సహకారంతో సొంత డబ్బులు ఖర్చు పెట్టుకుని గుడిని పునర్ వైభవం దిశలో కృషి చేస్తున్నారని ఈ సందర్భంగా అన్నారు. చారిత్రకమైన పురాతన యోగ లింగేశ్వర స్వామి గుడిని గత ప్రభుత్వం మాజీ ఎమ్మెల్యే కావాలనే ఈ గుట్టను ఎండోమెంట్ కు ఇవ్వకుండా చేశారని అన్నారు. వారి భూముల విలువ పెంచడం కోసం ప్రభుత్వ ఆధీనంలోనే ఉంచి ఈ గుడిని ఏమాత్రం అభివృద్ధి చేయలేదని కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే యోగ లింగేశ్వర స్వామి



ఆలయాన్ని ప్రభుత్వం ఎండోమెంట్ శాఖ పరిధిలోకి తీసుకోవాలని ఆధ్యాత్మిక కేంద్రంగా ప్రభుత్వం ఐదు కోట్లు నిధులతో అభివృద్ధి చేయాలని చిర్ర రాజు గౌడ్ డిమాండ్ చేశారు. రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ ప్రత్యేక చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యోగ లింగేశ్వర స్వామి టెంపుల్ కార్యనిర్వాక అధ్యక్షులు చింతలపాని వేణుగోపాల్ రెడ్డి ,టిజిఎఫ్ రాష్ట్ర కార్యనిర్వా కార్యదర్శి, జిల్లా బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ డాక్టర్ చల్లా శ్రీనివాస్,టి.జి.ఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాండ్య గంగు నాయక్, కాకతీయ యూనివర్సిటీ టీజీఎఫ్ ఇన్చార్జి డాక్టర్ చిలుముల నాగేశ్వరరావు,టిజిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి తుపాకుల రవి,టీజీఎఫ్ రాష్ట్ర నాయకులు డాక్టర్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# భరోసా కేంద్రంలో ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం

### జిల్లా ఎస్పి కిరణ్ ఖరే



భూపాలపల్లి టౌన్ జనవరి 24 మేజర్ న్యూస్ సూర్య: జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న జిల్లా కేంద్రంలోని భరోసా కేంద్రంలో సర్వీస్ రెగ్యులరైజేషన్ హక్కులు లేకుండా కాంట్రాక్టు ప్రాతిపదికన పని చేసేందుకు అర్హులైన మహిళా అభ్యర్థినిల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు జిల్లా ఎస్ పి కిరణ్ ఖరే బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఒక సంవత్సరం కాలవ్యవధి కి గా ను ఒక కౌన్సిలర్, ఇద్దరు సపోర్ట్ పర్సన్, ఒక లీగల్ సపోర్ట్ అధికారి, ఒక రిసెప్షనిస్ట్, మల్టీ పర్పస్ హెల్త్ వర్కర్ ఏఎన్ఎం ఉద్యోగ నియామకాలకు మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆయన తెలిపారు.

అర్హతలు: కౌన్సిలర్ ఉద్యోగానికి ఎం ఎస్ సి సైకాలజీ, ఎంఏ సైకాలజీ, ఎం.ఎస్.డబ్ల్యూ సపోర్ట్ పర్సన్ ఆఫీసర్ ఉద్యోగానికి ఎం.ఎస్.డబ్ల్యూ చైల్ డెవలప్మెంట్ సైకాలజీ విభాగం లో మాస్టర్స్ పూర్తి చేసి ఉండాలని లీగల్ సపోర్ట్ ఆఫీసర్ ఉద్యోగానికి ఎల్.ఎల్.బి, ఎల్.ఎల్.యం రిసెప్షనిస్ట్ ఉద్యోగానికి - గ్రాడ్యుయేట్ అయి ఉండాలని కంప్యూటర్ లిటరేట్ లేదా మరేదైనా అకౌంటింగ్ సాఫ్ట్వేర్ పరిజ్ఞానం ఉన్న దరఖాస్తుదారులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందని మల్టీ పర్పస్ హెల్త్ వర్కర్ ఏఎన్ఎం ఉద్యోగానికి బి.ఎస్.సి. నర్సింగ్/ జి ఎన్ ఎం (జనరల్ నర్సింగ్ మిడ్వైఫరి)/అూక (సహాయక నర్సు మిడ్వైఫ్) చేయాల్సి ఉంటుందన్నారు. ఆసక్తి కలిగిన అభ్యర్థినులు తమ బయో-డేటా, ఎడ్యుకేషనల్ సర్టిఫికెట్స్, అనుభవం సర్టిఫికెట్స్ ను https://womensafetywing.telangana.gov.in/careers వెబ్ సైటు ద్వారా ఈ నెల 31 వ తేది లోపు దరఖాస్తులు పంపించాలన్నారు. పై దరఖాస్తు విషయంలో సందేహాలుంటే షీ టీమ్ భరోసా సెంటర్ ఇన్చార్జి ఇన్స్పెక్టర్ 87126 58162 ఫోన్ నంబర్ ద్వారా సంప్రదించాలని ఎస్ పి కిరణ్ ఖరె తెలిపారు.

### కాఫెడ్ స్వచ్ఛంద సంస్థ వారి ఆధ్వర్యంలో

# నిత్యావసర వస్తువుల పంపిణీ

వెంకటాపురం నూగూరు జనవరి 24 సూర్య మేజర్ న్యూస్: ములుగు జిల్లా వెంకటాపురం మండలం లోని ముకునూరు పాలెం లో కాఫెడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పన్నెండు కుటుంబాలకు ఒక కేజి కొబ్బరి నూనె,ఒక కేజి పసుపు, వంట పాత్రలు వస్తువులను సీఐ బండారి. కుమార్ ఎస్ ఐ రేక. అశోక్, కాఫెడ్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ లూర్దు రాజు, గోగులమూడి హరికృష్ణ చేతుల మీదుగా పంపిణి చేయటం జరిగింది. ఈ సందర్భంగా సీఐ బండారి కుమార్ మాట్లాడుతూ వెంకటాపురం వాజేడు మండలం లోని నిరుపేదలకు చేస్తున్న సహాయ కార్యక్రమాలకు కాఫెడ్ స్వచ్ఛంద వారికి ధన్యవాదాలు తెలియ చేసారు. గ్రామ ప్రజలతో మాట్లాడుతూ మీరు ఇక్కడే ఉండి పనులు చేసుకోండి మీకు ప్రభుత్వ పరంగా వచ్చే అన్ని సదుపాయాలు మీకు అందిస్తాము అని హామీ ఇచ్చారు. అలానే మీ పిల్లలు అందరిని చదివించండి అని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమకానికి పోలీస్ సిబ్బంది, వెంకటాపురం మండల కోఆర్డినేటర్ హనుమంత్, ఇందిర, పద్మ, ఉషా, తదితరులు పాల్గొన్నారు



### జాతీయ ఓటర్ దినోత్సవాన్ని

# విజయవంతం చేయాలి

### కలెక్టర్ భవేష్ మిశ్రా



భూపాలపల్లి టౌన్ జనవరి 24 మేజర్ న్యూస్ సూర్య: జాతీయ ఓటర్ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ ఎన్నికల సంఘం ఆదేశాలతో మేరకు 14వ జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకుని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టర్ కార్యాలయ సముదాయ ప్రాంగణంలో గురువారం 25న జాతీయ ఓటర్ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరులు రాజ్యాంగబద్ధంగా తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని ప్రజల్లో ఓటు హక్కు నమోదుపై అవగాహన కల్పించేందుకు' ఓట్ ఫర్ షూర్ నినాదంతో జాతీయ ఓటర్ దినోత్సవం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

## మహా జాతరలో ట్రాఫిక్ నియంత్రనే కీలకం

### పార్కింగ్ స్థలాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్



తాడ్వాయి జనవరి 24 మేజర్ న్యూస్ సూర్య: మహా జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా దర్శనం చేసుకునే విధంగా పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేయనున్నట్లు ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ అన్నారు. వచ్చేనెల ఫిబ్రవరి 21 నుంచి జరిగే మహా జాతరకు తెలుగు రాష్ట్రాల నుంచే కాక ఇతర రాష్ట్రాలకు నుంచి కూడా భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తారు.కనుక ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందు జాగ్రత్తగా బుధవారం అయన తన సిబ్బందితో కలిసి మేడారంలోని ట్రాఫిక్ డైవర్షన్ పాయింట్లు, పార్కింగ్ స్థలాలను,ఆలయ ప్రాంగణం, మీడియా పాయింట్, హెలిప్యాడ్ ప్రధాన కూడళ్లలో సిబ్బందితో కలిసి పరిశీలించారు.నేరాల నియంత్రణ సీసీ కెమెరాలు ఏర్పాటు వసతి పై ప్రత్యేకంగా పరిశీలించారు.గత జాతరలో తలెత్తిన ఇబ్బందులు ఈ జాతరలో తలెత్తకుండా ముందు జాగ్రత్తగా పటిష్టమైన ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీ రవీందర్,పసర సిఐ శంకర్, ఎస్ ఐ శ్రీకాంత్ రెడ్డి పోలీస్ సిబ్బంది సాంబయ్య, రమేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# మేడారం మహా జాతర పనులన్ని నాసిరకం

### అంచనాలు పెంచి అందినకాడికి దోపిడీ

### కొరవడిన అధికారుల పర్యవేక్షణ లోపం

### ములుగు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బడే నాగజ్యోతి



మొదటి పేజీ తరువాయి..

పేరుతో గత ప్రభుత్వన్నీ నిందించిన మంత్రి సీతక్క అధికారంలోకి రాగానే అదే జాతరను పట్టించుకోకుండా వదిలేయడం దారుణం.ప్రభుత్వం జాతరను పట్టించుకోకుండా అధికార పార్టీ నాయకులకు అప్పజెప్పి చేతులు దులుపుకుంటుంది. దాదాపు కోటి మందికి పైగా హాజరయ్యే మేడారం జాతర పనులలో అధికారుల పర్యవేక్షణ లేకపోవడం శోచనీయమ న్నారు. అంచనాలు భారీగా పెంచి ఆడబ్బులు జాతర పనులపేరుతో అధికార పార్టీ నాయకులు జేబులు నింపుతుంది కాంగ్రెస్ ప్రభుత్వం. నాణ్యత లోపల వలన నెర్రలు బారుతున్న సీసీ రోడ్లు,గుంటలు పడుతున్న మట్టి రోడ్లు.ఊరట్టం నుండి కాల్వపల్లి కి వెళ్లే మట్టి రోడ్డు పోసిన 10 రోజులకే దుమ్ముతో అధ్వానంగా తయారైంది. 25 లక్షలతో పనులు ప్రారంభించిన మేడారం-కొండయి-ఊరట్టం రోడ్డు పగుళ్ళ, కంకర తెలి భక్తులకు అసౌకర్యం కలుగుతుంది. ఇదే పరిస్థితి కొనసాగితే జాతర మొదలయ్యే నాటికి భక్తులకు తీవ్ర ఇబ్బందులు తప్పవు. సౌకర్యాలు పెంచి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని గుర్తుకు ఉంచుకోవాలని పసర నుండి లింగాల వెళ్లే రోడ్డు మధ్యలో దాదాపుగా 10కిలోమీటర్ల మేర కంకర పోసి వదిలేసిన సంబంధిత గుత్తేదారు పట్టించుకో కుండా వదిలేసిన అధికార యంత్రాంగం. ప్రభుత్వం అధికారులు వెంటనే మేల్కొని మేడారం జాతరప నులలో వేగం పెంచి జాతర విజయవంతం కోసం కృషిచేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గొంది వాణిశ్రీ, మాజీ జడ్పీటీసీ రామసహాయం శ్రీనివా స్ రెడ్డి,బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు దండుగల మల్లయ్య, మేడారం సర్పంచ్ చిడం బాబూ రావు, ఊరట్టం సర్పంచ్ గొంది శ్రీధర్, మండల మహిళ అధ్యక్షు రాలు సోమా నాగమ్మ, మాజీ ఎంపీటీసీ సోలం వెంకటేశ్వర్లు, మీడియా ఇంచార్జ్ కోట సురేష్, జీడీ బాబు తదితరులు ఉన్నారు.





### నివాళులు అర్పించిన

## మోకు దెబ్బ నాయకులు

నర్సంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ (సూర్య ): కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు డా. కత్తి వెంకట్ స్వామి గౌడ్ మాతృమూర్తి తిరుపతమ్మ మంగళవారం స్వర్గస్తులయ్యారు. బుధవారం పట్టణం లోని వారి స్వగృహంలో కీ:శే:తిరుపతమ్మ పార్థివ దేహం పై గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్, నాయకులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆమె కుమారులు మల్లయ్య గౌడ్, వెంకట్ స్వామి గౌడ్, జనార్ధన్ గౌడ్ లను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి గౌడిశాల సదానందం గౌడ్, మోకుదెబ్బ జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్, రాష్ట్ర నాయకులు గంప రాజేశ్వర్ గౌడ్, మచ్చిక రాజు గౌడ్,మద్దెల సాంబయ్య గౌడ్, బోడిగే మల్లేశం గౌడ్, దొంతి సంతోష్ గౌడ్,కల్లెపు వెంకట్ గౌడ్,మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, చంద్రమౌళి గౌడ్, శ్రీనివాస్ గౌడ్, మాచర్ల సమ్మయ్య గౌడ్,దుర్గేష్ గౌడ్, సాంబయ్య గౌడ్ లు పాల్గొన్నారు.

### వరంగల్ జిల్లా గోపా కమిటీ ఆధ్వర్యంలో

గోపా జిల్లా ప్రధాన కార్యదర్శి డా. బొమ్మెర కుమారస్వామి గౌడ్ కీశే. తిరుపతమ్మ పార్థివ దేహం పై పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ అధ్యక్షులు రామగోని సుధాకర్ గౌడ్, ఈసీ మెంబెర్ అంబాల రాంగోపాల్ గౌడ్,జక్కుల మధు గౌడ్, సదానందం గౌడ్, మల్లేశం గౌడ్, గంగాధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖకు భవనం లేక ఇబ్బందులు

### సబ్ స్టేషన్ ఆపరేటర్ గదిలో కార్యకలాపాలు

### ఊరికి దూరంగా రెండు కిలోమీటర్ల దూరంలో సబ్ స్టేషన్

### అవస్థలు పడుతున్న వినియోగదారులు



గణపురం జనవరి 24 మేజర్ న్యూస్ సూర్య: విద్యుత్ శాఖకు పక్కా భవనం లేక సబ్ స్టేషన్ ఆపరేటర్ గదిలో కార్యకలాపాలు నిర్వహించాల్సిన పరిస్థితి ఏర్పడింది. గతంలో గణపురం ప్రధాన రహదారిపై శ్రీకృష్ణ పాల శీతలీకరణ కేంద్రంలోని ఓ గదిలో విద్యుత్ శాఖ ఏఈ, సిబ్బంది కోసం గదిని అద్దెకు తీసుకున్నారు. ఈమధ్యే పాల శీతలీ కరణ కేంద్రం ప్రారంభం కావడంతో ఆ గదిని ఖాళీ చేశారు. మండల కేంద్రంలో ప్రభుత్వం ఆధ్వర్యంలో ఎక్కడ గదులు ఖాళీ లేకపోవడంతో తప్పని పరిస్థితుల్లో మండల కేంద్రానికి రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న సబ్ స్టేషన్ ఆపరేటర్ గదిలో ప్రస్తుతం విద్యుత్ శాఖ కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. దీంతో వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. విద్యుత్ బిల్లుల చెల్లింపు తో పాటు వివిధ అవసరాల కోసం వచ్చే మండల ప్రజలు రెండు కిలోమీటర్లు నడవలేక అసహనం వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ శాఖకు పక్కా భవన నిర్మాణం కోసం స్థలం కేటాయించడంతోపాటు నూతన భవనాన్ని నిర్మించాలని మండల ప్రజలు అధికారులను కోరుతున్నారు.

# హ్యాండ్ బాల్ విజేతకు అభినందనల వెల్లువ

### కరిష్మా బేగంను సన్మానించిన కళాశాల అధ్యాపకులు

ఆత్మకూర్ :జనవరి; 24,(సూర్య న్యూస్): అంతర్రాష్ట్ర హ్యాండ్ బాల్ పోటీలలో వరంగల్ జిల్లా హాండ్ బాల్ జట్టు తరపున ఈనెల 16వ తేదీన ఆదిలాబాద్ జిల్లాలో జరిగిన హ్యాండ్ బాల్ పోటీల్లో పాల్గొని వరంగల్ జట్టును రన్నర్ అఫ్ గా నిలపడంలో ప్రధాన పాత్ర పోషించింది జూనియర్ కళాశాల విద్యార్థిని కరిష్మా బేగం ను బుధవారం కళాశాలలో అధ్యాపక బృందంఘనంగా సన్మానించారు.. కరిష్మా బేగం ఆత్మకూరు ప్రభుత్వజూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతోంది.. ఈ సందర్భంగా జిల్లా హ్యాండ్ బాల్ జట్టు తరపున పాల్గొని విజయం సాధించడం పట్ల కళాశాల ప్రిన్సిపాల్ నరసింహారెడ్డి, అధ్యాపకులు హర్షం వ్యక్తం చేసి కరిష్మా బేగంను శాలువాతో సత్కరించడం జరిగింది. అంతేకాకుండా త్వరలో బీహార్ లో జరగబోయే జాతీయస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు కరిష్మా బేగం ఎంపిక కావడం పట్ల కూడా ప్రిన్సిపాల్, అధ్యాపకులు సంతోషం వ్యక్తం చేశారు. కాగ తెలంగాణ రాష్ట్ర జట్టు తరపున జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన కరిష్మా బేగం హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలంలోని ఒక చిన్న గ్రామమైన హౌజ్ బుజుర్గ్ లోని నిరుపేద కుటుంబాలో ఆణిముత్యమై గ్రామానికి పేరు ప్రఖ్యాతులు సంపాదించడం అభినందనీయంగా అధ్యాపకులు పేర్కొన్నారు.



# బాలికలకు అవగాహన సదస్సు




నర్సంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ (సూర్య ): పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో బుధవారం జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా స్వయంకృషి సోషల్ వర్క్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఎఫ్ ఎంఎంసోషల్ సర్వీస్ సొసైటీ సహకారంతో బాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ స్వయంకృషి సంస్థ నిర్వాహకులు బెజ్జంకి ప్రభాకర్ మాట్లాడుతు ఆడపిల్లల రక్షణ, ఆడపిల్లల అభివృద్ధి కొరకు సమాజంలోని ప్రతీ ఒక్కరు పాటు పడాలని పిలుపు నిచ్చారు. ఆడపిల్లల పైన వివక్షను విడనాడి మగ పిల్లలతో సమానంగా పెంచి అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలని కోరారు. ఆడపిల్లలు సమస్యలను ఎదిరించే స్థాయి కి ఎదగాలని తెలిపారు. ఆడపిల్లలు తమకు ఎలాంటి ఆపదలు, సమస్యలు ఎదురయినా వెంటనే చైల్ హెల్ప్ లైన్-1098, పోలీస్ -100 టోల్ ఫ్రీ నంబర్స్ కి కాల్ చేసి సమాచారం అందించి సహాయం తీసుకొని రక్షణ పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కాంతారావు, ఉపాధ్యాయులు నరేందర్, సిబ్బంది, బాలికలు పాల్గొన్నారు.

# ఆరోగ్యంగా జీవించడం ఒక వరం లాంటిది

### రెడ్ క్రాస్ వైద్య శిబిరంలో ఉచిత వైద్యాన్ని పొందండి

### సర్పంచ్ పర్వతగిరి రాజు




ఆత్మకూరు జనవరి 24,(సూర్య న్యూస్): మానవ జీవితంలో ఆరోగ్యంగా జీవించడం ఒక వరం లాంటిదని, ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆత్మకూర్ సర్పంచ్ పర్వతగిరి రాజు అన్నారు. బుధవారం ఆత్మకూరు మండల కేంద్రంలో రెడ్ క్రాస్ మొబైల్ మెడికేర్ యూనిట్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని సర్పంచ్, ప్రారంభించారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ పెసరు విజయ్ చందర్ రెడ్డి ఆదేశాల మేరకు ఉచిత సంచార వాహనం వైద్య శిబిరం 60 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు గ్రామ పంచాయతీ ఆవరణలో నిర్వహించడం జరిగింది. వైద్య శిబిరంలో 92 మంది కి బీపీ షుగర్ వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు రెడ్ క్రాస్ పాలకవర్గం ప్రతినెల మొబైల్ మెడికేర్ యూనిట్ ద్వారా శిబిరాల నిర్వహించి మందులను అందజేస్తుంది. రెడ్ క్రాస్ సిబ్బంది తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డిపార్మెంట్ ఆఫ్ ఎంపవర్మెంట్ పర్సన్ విత్ డిజాబిలిటీస్, భారత ప్రభుత్వ సహకారంతో వృద్ధులకు ఇంటి వద్దనే సేవల అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ డాక్టర్లు డాక్టర్ టి మదన్మోహన్ రావు డాక్టర్ మహమూద్ తహ మహమూద్ రెడ్ క్రాస్ సిబ్బంది గుల్లేపెల్లి శివకుమార్, గంగాధర్ బి అనిల్ నరసింహ చారి పోషాలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# నివాళులు అర్పించిన కౌన్సిలర్

### కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేత



నర్సంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ (సూర్య ): పట్టణం లోని పదో వార్డులోని శివ నగర్ కు చెందిన సకినాల కుమారస్వామి అకాల మరణం చెందడంతో ఆ కుటుంబాన్ని పరామర్శించి పూల మాల వేసి నివాళులు అర్పించి అనంతరం వారి కుటుంబానికి 5000 రుపాయలను స్థానిక కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్ అందించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ భర్త నాగిశెట్టి ప్రసాద్,వార్డు నాయకులు ఎదురబోయిన రామస్వామి, నాడెం సాంబయ్య, శీలం రమేష్, దోనాల రవి, చల్ల కరుణాకర్, వలస సత్యనారాయణ, శెర్ల శ్రీనువాస్, అరపెల్లి బాబు, నాగిశెట్టి ప్రవీణ్,పస్తం కృష్ణ, హనుమంతు, రాము, అరపెల్లి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ పంటలో యాజమాన్య పద్ధతులు పాటించాలి




### జిల్లా ఉద్యాన అధికారి సూర్యనారాయణ

నర్సింహులపేట జనవరి 24 సూర్య మేజర్ న్యూస్. ఐఫోన్ పంటలో యాజమాన్య పద్ధతులు పాటించాలి జిల్లా ఉద్యాన అధికారి సూర్యనారాయణ. బుధవారం మండల కేంద్ర రెవెన్యూ పరిధిలో రైతు కొండ్రెడ్డి సోమిరెడ్డి ఆయిల్ పామ్ క్షేత్రంలో మండలంలో ఆయిల్ పామ్ సాగు చేస్తున్న 67 మంది రైతులు,550 ఎకరాల విస్తీర్ణం గల రైతులతో ఆయిల్ పామ్ సాగులో తీసుకోవలసిన యాజమాన్య పద్ధతులు మెలుకోలు గురించి రైతు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం ఏర్పాటు చేశారు. అనంతరం జిల్లా ఉద్యాన అధికారి సూర్యనారాయణ మాట్లాడుతూ రైతులకు ఆయిల్ పామ్ పంట యొక్క ఆవశ్యకత సాగులో తీసుకోవలసిన నీటి యాజమాన్యం ఎరువుల యాజమాన్యం పురుగుల యాజమాన్యం ఇతర చేయదలచిన కార్యక్రమాలపై వివరించారు.ఈ కార్యక్రమంలో మల్యాల ఉద్యాన శాస్త్రవేత్త డాక్టర్ ఈ రాంబాబు పాల్గొని ఆయిల్ పంప్ పంటలోని చీడపీడల యాజమాన్యం మరియు వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు వివరించడం జరిగింది. మరియు ఆయిల్ఫెడ్ జిల్లా ఇంచార్జ్ రాములు మాట్లాడుతూ మార్కెటింగ్ మరియు రవాణా విషయంలో కోత విషయంలో రైతులు ఆచరించవలసిన విషయాలను వివరించారు. ఉత్సాహం ఉన్నటువంటి రైతులు ఈ పంట సాగుకు ముందుకు రావాలని కోరారు. ఉద్యాన అధికారి రాకేష్ మాట్లాడుతూ బిందు సేద్య నిర్వహణ మరియు మొదటి రెండు సంవత్సరాలు లేత తోటల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించివివరించారు. మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ మాట్లాడుతూ ఆయిల్ పంప్ పంట మంచి భవిష్యత్తు ఉన్నటువంటి పంట చీడపీడలు కోతుల బెడద లేదు దొంగల బెడద లేదు మంచి మార్కెటింగ్ ఉన్నటువంటి పంట కాబట్టి రైతులంతా ఈ పంట వైపు మొగ్గు చూపాలనికోరారు. జైన్ డ్రిప్ ఇరిగేషన్ జోనల్ మేనేజర్ భవాని ప్రసాద్ మాట్లాడుతూ డ్రిప్పు యొక్క నిర్వహణ ఎరువుల యాజమాన్యంరైతులకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఆయిల్ఫెడ్ మండల ఫీల్ ఆఫీసర్ అనిల్ కుమార్ అవినాష్ రైతులు సోమిరెడ్డి లచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



నర్సంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ (సూర్య ): ఓబీసీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ కత్తి వెంకటస్వామి తల్లి కీ: శే: కత్తి తిరుపతమ్మ, 10వ వార్డుకు చెందిన కీ: శే: సకినాల కుమారస్వామిలు అనారోగ్యంతో మరణించగా వారి మృతదేహాలకి పూలమాల లు వేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం తక్కలపల్లి రవీందర్ రావు, పట్టణ అధ్యక్షులు బత్తిని రాజేందర్, వరంగల్ జిల్లా ఓబీసీ అధ్యక్షులు ఓర్సు తిరుపతి, పట్టణ ఉపాధ్యక్షులు పంబి వంశీ, అధికార ప్రతినిధి గుంటి వీర ప్రకాష్,నాయకులు లక్కాసు రమేష్, డిష్ బాబా, గిరగాని రమేష్, తుమ్మల పెల్లి సందీప్, రామగౌని శ్రీనివాస్, పెద్దపెల్లి శ్రీనివాస్, దండం రతన్ కుమార్, జన్ను మురళి, అనిశెట్టి జీవన్ కుమార్, దేశి సాయి పటేల్ లు పాల్గొన్నారు.

## తాళ్లపూసపల్లి కాంప్లెక్స్‌కు కుర్చీల బహూకరణ



కేసముద్రం,జనవరి 24, మేజర్ న్యూస్ (సూర్య): తలపోసపల్లి స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని ఎంపీ యుపిఎస్ అన్నారంకు చెందిన ఉపాధ్యాయుడు ఎం.సూర్య ప్రకాష్, ఎంపీ యుపిఎస్ బేరువాడకు చెందిన ఉపాధ్యాయులు బి.వెంకన్న,ఎం. సంధ్యారాణి బుధవారం పాఠశాల సముదాయానికి 60 కుర్చీలు బహూకరించారు.ఈ సందర్భంగా తాళ్లపూసపల్లి స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం. కోట కనకయ్య మాట్లాడుతూ..పాఠశాల సముదాయ బలోపేతానికి, సముదాయ ఉపాధ్యాయులు పెద్ద మనసుతో సహకరించాలని, విద్యార్థిని,విద్యార్థుల అభివృద్ధికి పాటుపడాలని కోరుతూ దాతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ సెక్రటరీ, యుపిఎస్ రంగాపురం ప్రధానోపాధ్యాయులు గోపాల శ్రీధర్,యుపిఎస్ అన్నారం హెచ్ఎం బి. శ్రీధర్, యుపిఎస్ బేరువాడ హెచ్ఎం బీరం జనార్దన్ రెడ్డి,దాతలు, ఉపాధ్యాయుడు ఓమ సంతోష్,తాళ్లపూసపల్లి జడ్పీ హైస్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజు రవిచంద్రకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మున్నూరు కాపు నాయకులు



కేసముద్రం,జనవరి 24, మేజర్ న్యూస్ (సూర్య): రాజ్యసభ సభ్యులు, రాష్ట్ర మున్నూరు కాపు సంఘం గౌరవ అధ్యక్షులు, గాయత్రి గ్రానైట్స్ అధినేత వద్దిరాజు రవిచంద్ర జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని కేసముద్రం మండల కాపు నాయకులు ఖమ్మంలోని ఆయన స్వగృహానికి వెళ్లి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర మున్నూరు కాపు సంఘం కార్యదర్శి,కేసముద్రం మండల మున్నూరు కాపు సంక్షేమ సంఘం అధ్యక్షులు చందా గోపి, ప్రధాన కార్యదర్శి కముటం స్వామి, వ్యవస్థాపక అధ్యక్షులు ఆకుల సుధాకర్, ఉపాధ్యక్షులు పాల శ్రీనివాస్, నూకల వెంకటేశ్వర్లు, సాంకేతిక విభాగం అధ్యక్షులు పిన్ని రాము, కార్యవర్గ సభ్యులు గుండు దామోదర్, ఆరుద్రపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాజెక్టు పనులు సకాలంలో పూర్తి చేయండి

### విపిఆర్పిఆప్, లోకోస్ ఆప్‌పై శిక్షణ
### సఖి సేవలపై అవగాహన
### చెన్నారావుపేట ఏపీఎం ముక్కెర ఈశ్వర్



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆశాజ్యోతి మండల సమైక్య కార్యాలయంలో సమైక్య అధ్యక్షురాలు హైమ అధ్యక్షతన గ్రామ సంఘాల వివోఏలకు సమీక్ష సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సమీక్ష సమావేశాన్ని ఉద్దేశించి అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ ముక్కెర ఈశ్వర్ మాట్లాడారు.గ్రామపంచాయతీ డెవలప్మెంట్ ప్లానింగ్ లో భాగమైన విపిఆర్పి ఆప్ పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ సకాలంలో పూర్తి చేయాల్సిందిగా దిశా నిర్దేశం చేశారు. ప్రాజెక్టు పరమైన అంశాల పై సమీక్ష నిర్వహించి సకాలంలో క్రమశిక్షణతో పనులు చేసినప్పుడే మంచి మెరుగైన



ఫలితాలు వస్తాయని ఆ దిశలో అందరూ ప్రయాణించాల్సిందిగా కోరారు. లేని యెడల ప్రాజెక్టుపరమైన చర్యలకు బాధ్యులవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నేషనల్ ప్రాజెక్టుకు సంబంధించిన లోకోస్ యాప్ పైన ఏర్పడిన వివిధ సమస్యలకు పరిష్కార మార్గాలను సిబిఓ అడిటర్ వెంకట్ తెలియచేశారు. సఖి కార్యాలయం నుండి మహిళా చట్టాలు, హక్కులు, సఖి కార్యాలయం ద్వారా చేపడుతున్న కార్యక్రమాల గురించి సైకో సోషల్ కౌన్సిలర్ లు ఎండి. నూర్జహాన్, నిర్మలాదేవిలు సమైక్యలో వివిధ గ్రామ సంఘాల సమావేశాలలో మహిళలకు తెలియ చేయవలసిందిగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి ముంజ లక్ష్మి, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు కట్టయ్య, మంజుల, సుజాత, శ్రీలత, ఎంఎస్‌పి రజిత, శ్రీనిధి మేనేజర్ పిర్జోస్, కంప్యూటర్ ఆపరేటర్ ఉమా, వివిధ గ్రామ సంఘాల వివోఏలు అస్మా, సుధ, జ్యోతి, మంజుల, శరత్, శ్యామ్, రమేష్, కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులలో కూలీల సంఖ్యను పెంచాలి
### నర్సంపేట ఉపాధి హామీ ఏపిడి సాయి చరణ్



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): ఉపాధి హామీ పనులలో కూలీల సంఖ్యను పెంచాలని నర్సంపేట ఉపాధి హామీ ఏపిడి సాయి చరణ్ అన్నారు. బుధవారం చెన్నారావుపేట మండల కేంద్రంలోని ప్రజాపరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఫీల్ అసిస్టెంట్లతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామాలలో కూలీలకు ఉపాధి హామీ పనులను కల్పిస్తూ కూలీల సంఖ్యను పెంచాలన్నారు. అలాగే గ్రామపంచాయతీ నర్సరీలలో బ్యాక్ ఫిల్లింగ్ పూర్తిచేసి మొక్కల పెంపకాన్ని చేపట్టాలన్నారు. అలాగే ఉపాధి హామీ పనుల పట్ల ఎవరు నిర్లక్ష్యం చేయవద్దన్నారు. నిర్లక్ష్యం చేసినట్లయితే శాఖా పరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అదేవిధంగా ఉపాధి హామీ పనులకు సంబంధించిన వాటిపై పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఈగల భారతి, మండల పంచాయతీ అధికారి అంబటి శ్రీధర్ రాజు, ఏపీ ఓ అరుణ, ఉపాధి హామీ ఈసి కిషోర్ కుమార్, గ్రామపంచాయతీ కార్యదర్శులు, ఫీల్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

# బాల్య దశ నుండే ఆడపిల్లలను అన్ని రంగాల్లో ప్రోత్సహించాలి

## జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి

వరంగల్ జిల్లా ప్రతినిధి జనవరి 24 మేజర్ న్యూస్ (సూర్య)బాల్య దశ నుండే ఆడపిల్లలను అన్ని రంగాల్లో ప్రోత్సహించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసేలా అంకుటిత దీక్షతో పనిచేయాలని ఇందుకుగాను సంబంధిత అధికారుల సమన్వయం చాలా అవసరమని జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి తెలిపారు.బుధవారం వరంగల్ ఎంజీఎం మట్టేవాడ పద్మశాలి ఫంక్షన్ హాల్ నందు జిల్లా మహిళా శ్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా బాలల పరిరక్షణ కమిటీ సంబంధిత పోలీస్, విద్య, ఆరోగ్య, పంచాయతీ, క్రీడల వివిధ శాఖల అధికారుల సమన్వయంతో జాతీయ బాలిక దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జాతీయ బాలిక దినోత్సవం ఉద్దేశించి జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి మాట్లాడుతూ బాలికా సాధికారత , వారి హక్కుల కోసం సమయానుకూలంగా ఫిర్యాదు చేసే విధానంపై బాలికలకు అవగాహన ఎంతో అవసరమని చెప్పారు.జిల్లాలో బాల్యవివాహాలను రూపుమాపడానికి జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సంబంధిత అధికారుల సమన్వయంతో వారు తీసుకుంటున్న చర్యలను కొనియాడారు. లింగ వివక్షకపై తల్లితండ్రులు ఆలోచన సరళి మారితేనే సమాజంలో ఆడ మగ అనే లింగ బేధం మార్పు వస్తుందన్నారు. దేశం మొత్తం బాలికల అభ్యున్నతికి ప్రభుత్వాలు చేపడుతున్న కార్యక్రమాలు సఫలీకృతం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.జిల్లా సంక్షేమ అధికారి శారద మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జనవరి 24న భారతదేశం జాతీయ బాలిక దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని. మన సమాజంలో బాలికలు ఎదుర్కొంటున్న సమస్యల్ని పరిష్కరిస్తూ... బాలురు, బాలికల మధ్య అసమానతలను దూరంచేసేలా ప్రజల్లో అవగాహన కలిగించేందుకు జరుపుతున్నదే ఈ ప్రత్యేక దినోత్సవమని చెప్పారు. మహిళా, శిశు సంక్షేమ శాఖ, బాలికా సాధికారతపై హక్కులు, విద్య, ఆరోగ్యం, పోషకాహారం వంటి అంశాలపై అవగాహన కలిగిస్తూ..బాలికలను ముందుకు నడిపించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. విద్యార్థులు గొప్ప ఆశయంతో చదవాలని, బాలురకు దీటుగా బాలికలు అన్ని రంగాలు రాణించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయిలో నిర్వహించిన ఆటల పోటీలలో గెలిచిన 36 మందిపిల్లలకి బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. బాల్య వివాహ రహిత 13 గ్రామపంచాయతీలలోని సర్పంచులకు, పంచాయతీ సెక్రటరీలకు, అంగన్వాడి టీచర్లకు మొత్తం 39 మందికి సన్మానం నిర్వహించడం జరిగింది. అకాడమిక్స్ లో మరియు క్రీడల






విభాగంలో ప్రతిభ కనబరిచిన పదిమంది విద్యార్థినిలకు సి సి ఐ లలోని నలుగురు విద్యార్థినులకు మరియు జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా అద్భుత ప్రదర్శనకు ఆరుగురు విద్యార్థినిలకు మొమెంటో మరియు శాలువాలతో సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో డిపిఓ కల్పన , డివైఎస్ఓ సత్యవాణి , డి ఆర్ డి ఓ డి పి ఎం భవాని, సిడిపిఓలు, జిల్లా మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ పావని, సఖి అడ్మిన్,స్కూల్ ప్రిన్సిపల్స్ పీఈటీస్ డి సి పి యు విభాగం, సి డబ్ల్యూ సి, చైల్ లైన్ విభాగం,జెండర్, ఈక్విటీ కోఆర్డినేటర్ ఫ్లోరెన్స్ ,పోలీస్ విభాగం, సూపర్వైజర్లు అంగన్వాడీ టీచర్లు, విద్యార్థినిలు, మహిళా సాధికారత కేంద్రం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసేవ కోసం ఖాకీ వదిలి ఖద్దరు ధరిస్తా



మహబూబాబాద్ ప్రతినిధి, జనవరి24,మేజర్ న్యూస్ (సూర్య): ప్రజాసేవ కోసం ఖాకీ వదిలి ఖద్దరు ధరిస్తానని హైదరాబాద్ డిజిపి ఆఫీస్ ఎస్పీ డుంగ్రోతు నాగరాజు అన్నారు.బుధవారం మహబూబాబాద్ జిల్లాలో ఆయన పర్యటించారు. మొదట కురవి వీరభద్రస్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం కురవి నుండి వందలాది యువతతో బైక్ ర్యాలీ ద్వారామహబూబాబాద్ కు చేరుకొని మహబూబాబాద్ లోని అనాథ శరణాలయంలో అనాథ బాలబాలికలతో గడిపారు.అనాథ శరణాయలయం నిర్వాహకులు విజయ్ మహబూబాబాద్ డీఎస్పీ గా నాగరాజు విధులు నిర్వహించినప్పుడు చేసిన సాయం గుర్తుకు చేసుకొని భావోద్వేగానికి లోనయ్యారు. ఈ సందర్భంగా అనాథ శరణాలయం నిర్వాహకులు విజయ్ దంపతులతో ముచ్చటిస్తూ తన సహకారం ఎల్లవేళలా ఉంటుందని, తనకు ఎప్పుడైనా ఫోన్ కాల్ ద్వారా సంప్రదించవచ్చునని తెలిపారు.ఈ సందర్భంగా పాత్రికేయులతో ముచ్చటిస్తూ.. మహబూబాబాద్ డీఎస్పీ గా విధులు నిర్వహించిన కాలంలో మహబూబాబాద్ ప్రజలతో తనకు విడదీయలేని అనుబంధం ఏర్పడిందని, ఇక్కడి ప్రజలు చాలా చైతన్యం కలవారని, గుడుంబా నిర్మూలనకు నడుం బిగించి గిరిజన కుటుంబాలను రక్షించడంలో తనకు ఇక్కడి ప్రజలు, మీడియా ఎంతగానో సహకరించారని, తనను డీఎస్పీగా చూడకుండా తమలో ఒకరిగా 'నాగరాజు దోస్త్' గా తనకు ప్రత్యేక స్థానాన్ని కల్పించారని తెలిపారు. కాగా ప్రస్తుతం పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఇక ఖాకీ వదిలి మహబూబాబాద్ ప్రజల సేవ కోసం ఖద్దరు వేసి

### ఎస్పీ డుంగ్రోతు నాగరాజు

### కాంగ్రెస్ పార్టీ తరుపున టికెట్ కోసం ప్రయత్నాలు

మానుకోట ప్రజలకు ఎంపీగా సేవలు అందించాలని యోచిస్తున్నట్టు నాగరాజు తన మనసులో మాటను తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ తరుపున టికెట్ కోసం ప్రయత్నాలు చేస్తున్నట్టు, అదృష్టం బాగుంటే, తనకు టికెట్ నుండిమహబూబాబాద్ పార్లమెంట్ స్థానానికి పోటీలో నిలుస్తానని ఆశాభావం వ్యక్తం చేశారు. గత ఏప్రిల్ కే తాను రిటైర్ కావాల్సిందని, ప్రభుత్వం మరో మూడేళ్ల సర్వీస్ పెంచడంతో ఇంకా సర్వీస్ లో కొనసాగుతున్నానని, టికెట్ లభిస్తే పోలీస్ ఖాకీ యూనిఫామ్ తీసేసి మానుకోట ప్రజల కోసం ఖద్దరు వేసి ప్రజాసేవకు అంకితమ వుతానని తెలిపారు.అనంతరం దళిత హిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఆ సంస్థ వ్యవస్థాపకులు గొర్రె చిట్టిబాబు ఆధ్వర్యంలో అయోధ్య శ్రీరాముని అక్షింతలు కానుకగా అందించి ఎస్పీ నాగరాజుకు శుభాకాంక్షలు తెలుపుతూ సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎస్పీ నాగరాజు అభిమానులు, అనుచరులు మండ విక్రమ్ గౌడ్, మలిశెట్టి వేణు, శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులూ జిలకర యాలాద్రి, శాంతన్ రామరాజు, సిహెచ్పి వ్యవస్థాపకులు గొర్రె చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వంలో అవినీతికి తావులేదు

- పాత బిల్లుల చెల్లించాకే కొత్త పనులు
- సీడీఎఫ్ నిధుల గురించి ఆరా
- గత పాలకుల వల్ల ప్రభుత్వ ఖజానా ఖాళీ
- పార్టీలకు అతీతంగా పని చేయాలి
- కోనో కార్పస్ మొక్కలను తొలగించి
- ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రునాయక్

మరిపెడ,జనవరి 24,మేజర్ న్యూస్ (సూర్య):మరిపెడ మున్సిపాలిటీని అన్ని విధాల ఆధునీకరించాలని, అందు కోసం పార్టీలకు అతీతంగా అంతా కలిసి పని చేయాలని ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ అన్నారు. బుధవారం ఆయన మరిపెడ మండల కేంద్రంలోని ఎస్పీ కమ్యూనిటీ హాల్లో మమున్సిపల్ చైర పర్సన్ గుగులోత్ సింధూర రవి, కమిషనర్ రాజు అధ్యక్ష తన జరిగిన కౌన్సిల్ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తొలుత అధికారులు ఎజెండాలోని అంశాలు చదివి వినిపించగా కౌన్సిల్ సభ్యులు ఎజెండాలను ఆమోదించారు. అనంతరం మున్సిపాలిటీలోని ఇంటి పన్నులు, సుందరీకరణ పనులు, ఎస్డీఎఫ్ నిధులు, టీఎఫ్ఐడీఎస్ నిధుల తాలూకా పనులు, పట్టణంలో జరిగిన పనులు, పెండింగ్ లో ఉన్న పనులు, మంజూరైన పనుల తాలూకా వివరాలు ఎమ్మెల్యేకు కౌన్సిల్ కు వివరించారు. ఈ సందర్భం గా రామావిలాస్ గల్లీ విస్తరణ గురించి చర్చ రాగా దానిపై స్పందించిన ఎమ్మెల్యే అతిత్వరగా చర్యలు తీసుకోవాలని,ప్రజలకు ఇబ్బంది కలుగకుండా పోలీసుల ప్రొటెక్షన్ తీసుకుని మిగతా ఇళ్లను తొలగించి వీధిని వెడల్పు చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని ఆదేశించారు. అదే విధంగా ప్రజలకు కూడా సహకరించాలని కోరారు. సీడీఎఫ్ నిధులు వాటికి సంబంధించిన పనులు మంజూరు గురించి మున్సిపల్ చైర్ పర్సన్ సింధూర రవినాయక్ వివరించారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే ప్రభుత్వం ఓ పాలసీ ప్రకారం ముందుకు సాగుతోందని, మంజూరైన పనులు టెండర్లు అయి ఉంటే పనులు తప్పకుండా పూర్తి చేస్తామన్నారు. ప్రభుత్వ ఖజానా గత పాలకుల వల్ల ఖాళీ అయ్యింది ఇకపై ప్రజలపై భారం మోపకుండా, కొత్త అప్పులు చేయకుండా ఉన్నంతలో విడతలవారీగా పనులు చేసుకోవాలని సూచించారు. అదే విధంగా మున్సిపాలిటీలోని కూన్య తండా వద్ద ఉన్న డంపింగ్ యార్డును తరలించాలని,



అందుకు అనువైన స్థలాన్ని చూడాలని ఆదేశించారు. ప్రజలకు అత్యంత హానికారకమైన కోనో కార్పస్ మొక్కలను తొలగించి వాటి స్థానంలో పూల మొక్కలను ఏర్పాటు చేయాలన్నారు. అదే విధంగా చోక్లాతండాలో వీధిదీపాలు, మాకుల దేవాలయం వద్ద ఆహ్లాదభరితమైన వాతావరణం కల్పిం చేలా ఏర్పాట్లు ప్రజలకు అనుగుణంగా మరుగుదొడ్ల ఏర్పాటు చేయాలన్నారు.

**ఇంటి నెంబర్లు మంజూరు చేయాలి..**

ప్రభుత్వ భూముల్లో నిబంధనలకు లోబడి ఇండ్లు కట్టుకుని నివసిస్తున్న నిరుపేదలకు భవన సముదాయాన్ని భట్టి ఇంటి నెంబర్లు కేటాయించాలని, ఉన్నతాధికారులతో చర్చించి వాటికి సంబంధించి విదివిధానలను అనుసరిస్తూ చేయాలని సూచించారు. 58, 59జీవోలు ప్రజలకు అర్థమయ్యే విధంగా వివరించి వాటి కింద వచ్చిన వారికి శాశ్వత పట్టాలు అందించేలా చూడాలన్నా రు. అంతే కాకుండా ఇంటి అనుమతుల విషయంలో అవకతవకలకు పాల్పడ కూడదని, కాంగ్రెస్ పాలనలో అవినీతికి తావు లేదన్నారు. ఇంటి అనుమతులను అన్ని పత్రాలు సరిగా ఉండి టీఎస్ బీపాస్ చెల్లింపు చేయించి 21రోజుల్లో అనుమతి వచ్చేలా చూడాలన్నారు. ఏళ్ల తరబడి ఇంటి నెంబర్లు కేటాయించక పోవటంతో ప్రభుత్వానికి ఆదాయం తగ్గుతోందని ఎట్టి పరిస్తితుల్లో ప్రభుత్వానికి ఆదాయం తగ్గకుండా చూసుకోవాలన్నారు. పలువురు అధికారులపై కౌన్సిల్ సభ్యులు అవినీతి ఆరోపణలు చేయగా ఇంకో సారి అలా జరగకుండా చూడాలని కమిషనర్ ను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ ముదిరెడ్డి బుచ్చి రెడ్డి, కౌన్సిలర్లు శ్రీను, రేఖ లలితా వెంకటేశ్వర్లు, మాచర్ల స్రవంతి భద్రయ్య, పానుగోతు సుజాత వెంకన్న, ఊరుగొండ శ్రీనివాస్, కిషన్, వీసారపు ప్రగతీ శ్రీపాల్ రెడ్డి, హతిరాం, ఎడెల్ల పరశురాములు,బయ్యా భిక్షం, కౌసల్య గణేష్, కో ఆప్షన్లు మక్బూద్, షేక్ ఖైరున్ హుస్సేన్, దేవరశెట్టి శ్రీలత లక్ష్మినారాయణ,తహసీల్దార్ సైదులు, విద్యుత్ ఏఈ పావని, మిషన్ భగీరథ అధికారులు,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## అమ్మవార్లను దర్శించుకున్న

# ఎలక్షన్ కమిషనర్



తాడ్వాయి జనవరి 24 మేజర్ న్యూస్ సూర్య: సమ్మక్క సారలమ్మ లను తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పార్థసారథి బుధ వారం కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకున్నారు. ముందుగా ఆయనకు పూజారులు గిరిజన సంప్రదాయం ప్రకారం డోలు సన్నాయి వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం ఆయన సమ్మక్క సారలమ్మలకు సిరే సారె పూలు పండ్లు సమర్పించి మొక్కలు చెల్లించారు. పూజారులు దేవాదాయశాఖ అధికారులు శేష వస్త్రాలతో ఘనంగా సన్మానించారు కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ పి శ్రీజ, తాహసిల్దార్ రవీందర్, ఈవో రాజేందర్ సిబ్బంది, పూజారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యా, వైజ్ఞానిక మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

### విద్య వైజ్ఞానికసభలను విజయవంతం చేయాలి

### మండల బాధ్యులు బాబు



నెల్లికుదురు జనవరి 24మేజర్ న్యూస్ (సూర్య): ఫిబ్రవరి 11, 12వ తేదీల్లో ఖమ్మంలో జరిగే తెలంగాణ ప్రోగ్రెస్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ద్వితీయ విద్యా, వైజ్ఞానిక మహాసభలను విజయవంతం చేయాలని మండల బాధ్యులు జీ.బాలు పిలుపునిచ్చారు.బుధవారం మండల కేంద్రంలోని ఎంఆర్సీ ముందువిద్య వైజ్ఞానికమహాసభపోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన జాతీయ విద్యా విధానం-2020 ప్రైవేటీకరణను బలోపేతం చేస్తూ, ప్రజాస్వామ్యం, సౌమ్యవాదం, లౌకిక తత్వం, ఫెడరలిజం లాంటి రాజ్యాంగ లక్షణాలకు తిలోదకాలు ఇచ్చేలా ఉందని, ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల విద్యారంగంలో సమస్యలు ఏళ్ల తరబడి పరిష్కారానికి నోచుకోవడం లేదన్నారు. విద్యారంగంలో చోటు చేసుకుంటున్న మార్పుల అవగాహ కొరకు విద్యా మహాసభలు దోహదపడతాయని అన్నారు.ఈ సమావేశంలో మండల సబ్ కమిటీ సభ్యులు సంగ శ్రీనివాస్, జీ. ఉదయ్ కిరణ్ ,ఎం. రవి, కే. బిక్షపతి, దయాకర్, పరంకుశ చారి, శ్రీనివాస్, స్రవంతి తదితరులుఉన్నారు.

## ప్రభుత్వ సలహాదారు వేంను కలిసిన మండల నాయకులు



నెల్లికుదురు జనవరి 24 మేజర్ న్యూస్(సూర్య) రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులుగా ఎంపికైనమహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే టి పి సి సి ఉపాధ్యక్షులువేం నరేందర్ రెడ్డిని బుధవారం నరేందర్ రెడ్డి స్వగృహంలో మర్యాదపూర్వకంగా మండలనాయకులుకలిసి శాలు వా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసిశుభాకాంక్షలు తెలిపారు. అనం తరం వారు మాట్లాడుతూప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలతో పాటు మహబూబాబాద్ జిల్లలో నెల్లికుదురుమండల అభివృద్ధిని ప్రోత్సహించాలని కోరారు.ఈ కార్యక్రమంలోడిసిసి ఉపాధ్యక్షులు బాలాజీనాయక్, జిల్లా నాయకులుకాసం రంజిత్ రెడ్డి,వైస్ ఎంపిపి జెల్ల వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇట్టేదేవేందర్ రెడ్డి,పెరుమాండ్ల మల్లేశం,వెంకట్ రెడ్డి,పిఎసిఎస్ డైరెక్టర్ రావుల సతీష్, సీనియర్ నాయకులుఆకుతోట సతీష్ పాల్గొన్నారు.

# విద్యతోనే విలువలు పెరుగుతాయి



## అదనపు కలెక్టర్ లెనిన్ వత్సవ్

మహబూబాబాద్ ప్రతినిధి, జనవరి 24,మేజర్ న్యూస్ (సూర్య): సమాజంలో గౌరవం పొందాలన్న,వ్యక్తిత్వ వికాసం వికసించాలన్న విద్యతోటే సాధ్యమని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సవ్ తెలిపారు.బుధవారం ఐడిఓసి లోని సమావేశ మందిరంలో ప్రపంచ బాలికల దినోత్సవం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లోని 10వ తరగతి విద్యార్థుల పరీక్షా ఫలితాల శాతాన్ని పెంపొందించుటకై జిల్లావ్యాప్త ప్రేరణ కార్యక్రమాన్ని, సంబంధిత కరపత్రాలు పోస్టర్లు బ్యానర్ను ఆవిష్కరించి ప్రారంభించారు.జ్యోతిప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు. చిన్నారులు చేసిన నృత్యం ఆకట్టుకుంది.తెలంగాణ సాంస్కృతి సారథి కళాకారులు ఆలపించిన గీతాలు విద్యార్థులను ఆలోచింపచేసాయి.అనంతరం సభను ఉద్దేశించి అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... విద్యార్థులు విద్యనభ్యసించడం ద్వారానే వ్యక్తిత్వం వికసిస్తుందని, ఉన్నతంగా రాణించగలుగు తారన్నారు.ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం నానాటికి పెరుగుతున్న దశలో విద్యార్థులు కూడా సాంకేతిక విద్యలో రాణిస్తూ ఉన్నతంగా ఎదగాలన్నారు ఈ పోటీ ప్రపంచంలో విద్యతోనే ఏదైనా సాధించవచ్చునన్నారు. ఆత్మవిశ్వాసం తో ముందడుగు వేయాలని, క్రమశిక్షణ పట్టుదల తోడైతే విజయం సాధించగలమన్న ఆత్మ ధైర్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. బాల్య వివాహాలు కూడా అంతరించిపోతాయని మహిళలందరూ వ్యక్తిత్వ వికాసంతో విలసిల్లుతూ సమాజంలో వెలుగొందుతారన్నారు. ఒక మహిళ విద్యావంతురాలు అయితే ఆ కుటుంబం అంతా ఆర్థికంగా అభివృద్ధి చెందుతుందని గ్రహించాలన్నారు.ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి అశోక్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా రాష్ట్రంలోని ప్రభుత్వ



ఉన్నత పాఠశాల విద్యార్థులకు నిర్వహించే ఉచిత ప్రేరణ సదస్సులలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థుల పరీక్ష ఫలితాలను పెంపొందించుట కొరకు పరీక్షల్లో విజయం సాధించాలంటే అనే అంశంపై ఉచితంగా ప్రేరణ సదస్సులు సైకాలజిస్ట్ల సంఘం సహకారంతో నిర్వహించనున్నామని, విద్యార్థులు, సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు సద్వినియోగపరచుకోవాలని, వివరాలకు ఫోన్ నెంబర్ 9989310141 లలో సంప్రదించాలనితెలిపారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ రమాదేవి డిప్యూటీ సీఈఓ నర్మద, సిడిపిఓ శిరీష సఖి సెంటర్ నిర్వాహకురాలు శ్రావణి చైల్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు డాక్టర్ డేవిడ్.వి.ఏలియా,జి సి డి ఓ విజయ్ కుమారి, డిఎంహెచ్వో డాక్టర్ అంబరీష తదితరులు విద్యార్థిని విద్యార్థులు తెలంగాణ సాంస్కృతి సారధి కళాకారులు తదితరులు పాల్గొన్నారు.



## ముదిరాజ్ రిజర్వేషన్లపై తీన్మార్ మల్లన్నతో భేటీ

### బిసి డి నుంచి ఏ లోకి మార్చాలన్న మెపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్

చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): ఎన్నో సంవత్సరాల నుంచి ఎదురు చూస్తున్న ముదిరాజ్ల రిజర్వేషన్ల అంశాన్ని తేల్చాలని ముదిరాజ్ ఎంప్లాయీస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ ముదిరాజ్ కోరారు. ప్రభుత్వంతో రిజర్వేషన్ల అంశం పై సంప్రదింపులలో భాగంగా బుధవారం హైదరాబాద్ లో తీన్మార్ మల్లన్నతో భేటీ అయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్రంలో 60 లక్షల జనాభా ఉన్న ముదిరాజ్ లు అనేక సమస్యల పై చర్చించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా వెంటనే జీవోనెం. 15ను అమలు చేయాలని కోరారు. అంతే కాకుండా తక్షణమే ముదిరాజ్ జనాభాను లెక్కించి జనాభాకు తగిన విధంగా రిజర్వేషన్ ఫలాలు అమలు చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ గొంతుక అయిన మెపా ప్రతిపాదించిన విధంగా రిజర్వేషన్లను వెంటనే అమలు చేయాలని ఆమేరకు ప్రభుత్వంతో ప్రకటన వచ్చేలా చూడాలని తీన్మార్ మల్లన్నను కోరారు. అసెంబ్లీ ఎన్నికలలో మద్దతు ప్రకటించిన విదంగానే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో సైతం ముదిరాజ్ లు కాంగ్రెస్ వెంట ఉంటారని సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ ముదిరాజ్ రిజర్వేషన్ అంశంపై తగిన ప్రకటన వచ్చేలా కృషిచేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

## టీపీయుఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ



కేసముద్రం, జనవరి 24, మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం , కేసముద్రం మండలం శాఖ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలోని హనుమాన్ టెంపుల్ నందు తపస్ (టీపీయు ఎస్) నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా బాధ్యులు రాగి సోమనర్సయాచారి , మండల శాఖ బాద్యులు ఓమ సంతోష్,రాజు, మండల ఉపాధ్యాయులు , తదితరులు పాల్గొన్నారు.

## మహిళా విభాగాన్ని బలోపేతం చేయాలి

### సేవాలాల్ మహిళా సేన జిల్లా అధ్యక్షురాలు స్రవంతి



మహబూబాబాద్ ప్రతినిధి, జనవరి 24,మేజర్ న్యూస్ (సూర్య): జాతి మనుగడ కోసం జాతి, శ్రేయస్సు కోసం మహిళా విభాగాన్ని బలోపేతం చేస్తానని సేవాలాల్ మహిళా సేన జిల్లా అధ్యక్షురాలు స్రవంతి అన్నారు.బుధవారం మానుకోట జిల్లా కేంద్రంలోని సేవాలాల్ సేన జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సేవాలాల్ సేన మహిళా విభాగం కమిటీలో భాగంగా మానుకోట సేవాలాల్ మహిళా సేన జిల్లా అధ్యక్షురాలిగా పర్వతగిరి గ్రామ సోమ్లా తండా పంచాయతీకి చెందిన భూక్యా స్రవంతిమోహన్ నాయక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకొని నియామక పత్రాన్ని జాతీయ కోర్ కమిటీ సభ్యులు ధరావత్ మోతిలాల్ నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సేవాలాల్ వెంకన్న నాయక్ చేతుల మీదుగా అందజేశారు. అనంతరం భూక్యా స్రవంతి మోహన్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలుగా బాధ్యతలుఅప్పగించినమోతిలాల్ నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సేవాలాల్ వెంకన్న, జిల్లా అధ్యక్షులు నందులాల్ నాయక్ లకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు గుగులోతు నందులాల్ నాయక్, సేవాలాల్ సేన జిల్లా ప్రధాన కార్యదర్శి బాదావత్ రాంబాబు నాయక్, సేవాలాల్ సేన జిల్లా అధికార ప్రతినిధి సురేష్ నాయక్, మానుకోట పట్టణ అధ్యక్షులు బోడ దిలీప్ నాయక్, కేసముద్రం మండల సేవాలాల్ సేన అధ్యక్షులు నరేందర్ నాయక్, చిన్నగూడూరు మండల సేవాలాల్ సేన నాయకులు బాదావత్ సురేష్ నాయక్, మహబూబాబాద్ మున్సిపాలిటీ ఆరో వార్డు అధ్యక్షులు బోడ సుమన్ నాయక్, జిల్లా నాయకులు, మండల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.



## లక్నవరం చెరువు వద్ద క్లీన్ అండ్ గ్రీన్ నిర్వహించిన అటవీశాఖ అధికారులు

ప్లాస్టిక్ వ్యర్థాలతో ముప్పు పొంచి ఉందన్న ఎఫ్ఆర్ఓ మాధవి శీతల్

గోవిందరావుపేట, జనవరి 24 (మేజర్ న్యూస్ సూర్య) : ప్లాస్టిక్ వ్యర్థాలతో మానవాళి మనుగడకు ముప్పు పొంచి ఉందని పసర అటవీ రేంజ్ అధికారిని మాధవి శీతల్ అన్నారు. ప్రముఖ పర్యటన కేంద్రమైన లక్నవరం చెరువు వద్ద బుధవారం జిల్లా అటవీ శాఖ అధికారి ఆదేశాల మేరకు సిబ్బందితో కలిసి క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా ప్లాస్టిక్ వ్యర్థాలను పోగుచేసి పూర్తిగా తొలగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ అధికారి శోభన్ సెక్షన్ అధికారి వేణుగోపాల్ సుజాత బీట్ అధికారి దీప్ లాల్ తదితరులతో పాటు పసర అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



## ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులుగా శ్రీనివాస్



మహాదేవపూర్. జనవరి 24, మేజర్ న్యూస్ సూర్య: మహాదేవపూర్ పట్టణ వాసవి ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులుగా చిటికెసి శ్రీనివాస్,తో పాటు సభ్యుల ప్రమాణస్వీకారం చేశారు, బుధవారం నాడు మహాదేవపూర్ పట్టణ ఆర్యవైశ్య యువజన సంఘం కార్యాలయంలో, వైశ్య యువజన సంఘం సభ్యుల ప్రమాణ స్వీకారం కార్యక్రమం నిర్వహించారు.ఆర్య వైశ్య యువజన సంఘం అధ్యక్షులు గా చిటికేసి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా నర్సిన కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శిగా ముక్తి మనోజ్, సంయుక్త కార్యదర్శిగా కలికోట మహేష్ కుమార్, కోశాధికారిగా ఇమ్మడి జగదీశ్వర్ లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు చిటికేసి శ్రీనివాస్ మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి తన శాయశక్తులా కృషి చేస్తానని సంఘ సభ్యులందరి సహకారంతో సంఘ అభివృద్ధికి పాటుపడతానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైశ్య పెద్దలు, యువజన సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ గర్ల్ చైల్ అవార్డు-2024కు ఎంపికైన

# తిమ్మరాయుని పహాడ్, 16 చింతల తండ

### ఉత్తమ సేవలు అందించిన పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడి టీచర్లకు ఘన సన్మానం



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): నేషనల్ గర్ల్ చైల్డ్-2024 అవార్డులకు చెన్నారావుపేట మండలంలోని తిమ్మరాయిని పహాడ్, 16 చింతల తండా గ్రామాలు ఎంపికయ్యాయి. బుధవారం జాతీయ బాలికల దినోత్సవంను పురస్కరించుకొని నేషనల్ గర్ల్ చైల్ డే వేడుకలను జిల్లాస్థాయిలో వరంగల్ లోని పద్మశాలి భవన్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాలలో బాల్య వివాహాలు జరగకుండా చూడడం, బాలికల హక్కులు కాపాడడం, మహిళా శిశు సంక్షేమ శాఖ నుండి బాలికలకు ఉత్తమ సేవలు అందించినందుకు గాను మండలంలోని తిమ్మరాయిన్ పహాడ్, 16 చింతల తండా గ్రామాలను జిల్లా అధికారులు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా గ్రామాలలో ఉత్తమ సేవలు అందించినందుకుగాను పంచాయతీ కార్యదర్శులు రాజ్ కుమార్, మమత, అంగన్వాడీ టీచర్లు అరుణకుమారి, దేవిలను జిల్లా సంక్షేమ అధికారిని శారద, జిల్లా పంచాయతీ అధికారిని కల్పన, జిల్లా విద్యాశాఖ అధికారిని వాసంతి, ఇతర శాఖల అధికారులు శాలువాలతో ఘనంగా సన్మానించి అవార్డులను అందించి అభినందించారు.

## ములుగు జిల్లాలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసి సుందరంగా మార్చడమే మంత్రి సీతక్క లక్ష్యం

### సిసి రోడ్లు పనులను ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్



ములుగు, సూర్య ప్రతినిధి జనవరి 24 (మేజర్ న్యూస్): జిల్లాలోని అన్ని గ్రామాలను సమగ్రంగా అభివృద్ధి పరచాలని లక్ష్యంతో స్త్రీ శిశు సంక్షేమ శాఖ పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క ఉన్నారని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అశోక్ అన్నారు. గోవిందరావుపేట మండల పస్రా గ్రామంలోని అభ్యుదయ కాలనీలో తెలంగాణ రాష్ట్ర పంచాయితీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖా మాత్యులు దనసరి సీతక్క ఆదేశాల మేరకు గ్రామ అంతర్గత రోడ్లకు సీసీ రోడ్లు మంజూరు అవగా అట్టి సీసీ రోడ్డు పనుల ప్రారంభోత్సవానికి ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ విచ్చేసి కొబ్బరికాయ కొట్టి సీసీ రోడ్డు పనులను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ సీతక్క మంత్రి అయిన మొదటి నెలలోనే మినీ అంగన్వాడీ కేంద్రాలను పునరుద్ధరణ చేసి 14000 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించేలా అంగన్వాడీ కేంద్రాలుగా మారుస్తూ మొదటి సంతకం చేశారని, అలాగే ఆసియాలోనే జరిగే అతిపెద్ద గిరిజన జాతర మేడారం జాతరకుగాను 75 కోట్లు మంజూరు చేయించి, భక్తులకు ఎటువంటి ఆటంకాలు లేకుండా అన్ని వసతులు ఏర్పాటు చేస్తూ, మేడారం జాతరను అంగరంగ వైభవంగా ఏర్పాటు చేయడంలో ముఖ్య పాత్ర పోషించారు. అలాగే ప్రతి మండలానికి అంతర్గత రోడ్ల కోసం 2 కోట్ల 50 లక్షల రూపాయల సీసీ రోడ్డు పనులను మంజూరు చేశారు. ఒక్క నెలలోనే ఎన్నో పనులను చేసిన సీతక్క ఉండే ఐదు ఏండ్లలో ప్రతి గ్రామాన్ని సుందరంగా తీర్చిదిద్దుతారు అని, ములుగు జిల్లాను అత్యంత అభివృద్ధి చేస్తుందని, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు చేపట్టి భవిష్యత్తు కల్పిస్తుందని, సీతక్క లాంటి నాయకురాలు దొరకడం ములుగు జిల్లాకు అతు పెద్ద వరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాంనాయక్, సహకార సంఘ అధ్యక్షులు పన్నాల ఎల్లారెడ్డి, ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి సుధాకర్, ఐఎన్ టియుసి జిల్లా అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు పులుగుజ్జు వెంకన్న, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు పెండెం శ్రీకాంత్, జిల్లా నాయకులు కణతల నాగేందర్ రావు, దేపాక కృష్ణ, బద్దం లింగారెడ్డి, జక్కు రణదీప్ గౌడ్, చెరుకుల సురేష్, అర్జుల వాసుదేవ రెడ్డి, వనుకూరి జయమ్మ, తదితర నాయకులు పాల్గొన్నారు.



## మంత్రి పొన్నంని కలిసిన ఎమ్మెల్యే దొంతి

నర్సంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ (సూర్య ): తెలంగాణ రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ని బుధవారం మర్యాద పూర్వకంగా కలిసిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి.హైదరాబాద్ లోని రాష్ట్ర సచివాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ని ఆయన ఛాంబర్ లో కలిసి నియోజవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు విషయాలపై చర్చించి సహకరించాలని కోరిన ఎమ్మెల్యే దొంతి.ఈ కార్యక్రమంలో టీపీసీసి సభ్యుడు పెండెం రామానంద్ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం




కేసముద్రం, జనవరి 24, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నడుస్తున్న హంగర్ రిలీఫ్ కార్యక్రమంలో భాగంగా 24వ రోజు బుధవారం లయన్ తంగళ్ళపల్లి భాస్కర్ తన 25వ, పెళ్లిరోజు పురస్కరించుకొని సరస్వతీ జ్యువెలరీ షాప్ ముందు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తంగళ్ళపల్లి నందయ్య, క్లబ్ ప్రెసిడెంట్ బెజ్జం ప్రేమ్ కుమార్, వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ కటకం చంద్రశేఖర్, ఫాస్ట్ జెడ్ సి ఎర్నం శ్రీరాములు,ఫాస్ట్ ప్రెసిడెంట్ బోగోజు నాగేశ్వర చారి, ఫాస్ట్ ట్రెజరర్ చింత కరుణాకర్,పాస్ట్ ట్రెజరర్ లక్కాకుల సత్యానారాయణ, లయన్ మారం సమ్మిరెడ్డి, లయన్ రాపాక కుమారస్వామి, లయన్ మడిపెద్ది వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## హైస్కూల్లో ముగ్గుల పోటీలు, వ్యాచారచన పోటీలు

### రాక్ స్టార్ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో



నర్మెట్ట జనవరి 24: మేజర్ న్యూస్ (సూర్య): నర్మెట్ట మండలం వెల్దండ గ్రామంలో రాక్ స్టార్ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో 75 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా బుధవారంప్రాథమిక ఉన్నత పాఠశాలలో ముగ్గుల పోటీ , వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో పాల్గొన్న విజేతలకు జనవరి 26వ తేదీన వేదిక పైనా విజేతలకు బహుమతులు అందజేస్తామని యూత్ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా యూత్ అధ్యక్షుడు బొల్లం అవినాష్ మాట్లాడుతూ విద్యార్థిని , విద్యార్థులు చదువు తో పాటు క్రీడా రంగంలో రాణించి గ్రామానికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు .ఈ కార్యక్రమంలో యూత్ ప్రధాన కార్యదర్శి నవీన్, కార్యదర్శి రాజు, నీల శ్రీకాంత్, సలహాదారులు మోహన్ భాషా, చిరంజీవి, ఉపాధ్యాయులు సత్యనారాయణ, విజయ,కవితశ్రీ, తిరుమల రెడ్డి,ప్రేమలత, విద్యార్థులు పాల్గొన్నారు.

## వరంగల్ పోలీస్ కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ కమిటీ



వరంగల్ జిల్లా ప్రతినిధి జనవరి 23 మేజర్ న్యూస్ (సూర్య): ఇటీవల జరిగిన ఉమ్మడి వరంగల్ జిల్లా ఉర్దూ వర్కింగ్ జర్నలిస్టుల ఎన్నికల లో గెలిచిన కమిటీ వరంగల్ పోలీస్ కమిషనర్( సిపి) అంబర్ కిశోర్ ఝూను, సెంట్రల్ జోన్ డిసిపి భారీ కి మర్యాద పూర్వకంగా కలిశారు.అనంతరం అంబర్ కిషోర్ ఝూ మాట్లాడుతూ తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు .క్రైమ్ కి ఆపడానికి పోలీస్, ప్రజల మధ్య వారధిగా ఉంటూ మీ వంతు సహాయం ఉండాలని అన్నారు .ఈ కార్యక్రమంలో వరంగల్ ఉమ్మడి జిల్లా ఉర్దూ జర్నలిస్టు అధ్యక్షుడు మహమ్మద్ సాజిద్ పాషా తో పాటు జనరల్ సెక్రెటరీ ఎంఏ నయీమ్ ట్రేజర్ ఎండి అమీర్ గౌరవ సలహాదారులు వహీద్ గుల్షన్ ఎస్ ఏం సయీద్ ,ఇస్మాయిల్ జాబి, వైస్ ప్రెసిడెంట్ ఎండి మునవార్ , ఎండి అక్రమ్, జాయింట్ సెక్రెటరీ, రియాజుద్దీన్, ఆర్గనైజర్ సెక్రెటరీ నిజాం, జబ్రి ,అంజత్, రఫిక్ తదితరులు పాల్గొన్నారు.



# శంకరం తండాలో వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర

### చెన్నారావుపేట ఎస్ బిఐ బ్యాంక్ మేనేజర్ మోహన్ లాల్



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): మండలంలోని శంకరం తండా గ్రామంలో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో చేపడుతున్న వివిధ పథకాలను గ్రామీణ ప్రజలకు తెలియజేసే ఉద్దేశంతో భారత సంకల్ప్ యాత్ర రథంతో ప్రదర్శన సభను నిర్వహించడం జరిగింది. గ్రామ సర్పంచ్ భూక్య బద్రు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో చెన్నారావుపేట స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ మోహన్ లాల్ పాల్గొని మాట్లాడారు. సామాజిక బాధ్యత కింద బ్యాంకులు అమలు చేస్తున్న ఇన్సూరెన్స్ పథకాలు, రుణాలు, సబ్సిడీ పథకాల గురించి తెలియజేశారు.గ్రామీణ ప్రాంత ప్రజలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే పథకాలు తెలుసుకుని లబ్ధి పొందినప్పుడే గ్రామీణ భారతం అభివృద్ధిలోకి వస్తుందని ప్రజలు అవగాహనను పెంచుకొని విధి విధానాలను అనుసరించి కేంద్ర ప్రభుత్వ సేవలను, సబ్సిడీ పథకాలను పొందాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి అంబటి శ్రీధర్ రాజు, యూనియన్ బ్యాంక్ కోఆర్డినేటర్ కళ్యాణ్, భారత్ గ్యాస్ మేనేజర్ శ్రీధర్, పంచాయతీ కార్యదర్శి ప్రమీల, వ్యవసాయ శాఖ నుండి పావని, అంగన్వాడీ టీచర్ వినోద, ఆశ కార్యకర్తలు రుక్మ, గాయత్రి, గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.

### పీడీఎస్ఎస్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో

## నిరుపేదలకు బట్టలు, దుప్పట్లు పంపిణీ



కేసముద్రం, జనవరి 24, మేజర్ న్యూస్ (సూర్య): పీపుల్స్ డెవలప్మెంట్ సర్వీస్ సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు బనిశెట్టి విజయ వెంకటేష్ లుమన్యంలో మహా ఘనుడు అనే ప్రోగ్రాం ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నూతన అల్లూరి సీతారామరాజు జిల్లాలోని,గుర్తుడు పాతకోట ఉప్పల గోతు కొత్త వీధి నేల మామిడి రంపచోడవరం అనే గ్రామాలలో మన్యం లోని నిరుపేదలకు,చిన్న పిల్లలకు దుప్పట్లు,చీరలు, దుస్తులు అందజేశారు. మన్యంలో మహా ఘనుడు చైర్మన్ పెద్దడ యోహాను ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. సుదూర ప్రాంతం నుండి వచ్చి మన్యంలోని నిరుపేద ప్రజలకు దుప్పట్లు,చీరలు దుస్తులు పంపిణీ చేయడం అభినందనీయం అన్నారు.బనిశెట్టి విజయ వెంకటేష్ మాట్లాడుతూ మాకు ఉన్నదాంట్లో కొంచెం నిరుపేదలకు సహాయం చేశామని అది దేవుని వలన సాధ్యమైందని ఆ దేవుని దయతో రానున్న రోజుల్లో ప్రపంచవ్యాప్తంగా నిరుపేదలకు సేవా కార్యక్రమాలు చేపడతామని,దేవుని కృప ప్రజల ఆశీర్వాదాలు తమపై ఉండాలని కోరారు. ఆహారం, బట్టలు లేకుండా ఇబ్బందులు పడుతున్న నిరుపేదలు ఎక్కడ ఉన్న తమకు సెల్ నెంబర్ 9885581230, 9866956692 ద్వారా సమాచారం అందిస్తే తమకు తోచిన సహాయం చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాల యేసు ,రాజ్ కుమార్ , శైలేష్, పసునూరి జాకోబ్ , విజయ కుమార్ సామియేల్ కింగ్,రాజు, సాగర్ రాజు , దివ్య జాన్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



## ఐఎన్టియుసి నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే గండ్ర

భూపాలపల్లి రూరల్, (మొగుళ్లపల్లి), జనవరి 24 మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ ఐఎన్టీయూసీ 327 నూతన సంవత్సర క్యాలెండర్ ను భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు బుధవారం మండల కేంద్రంలోని విద్యుత్ ఉప కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. విద్యుత్ కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. విద్యుత్ కార్మికులకు ఎలాంటి సమస్యలు ఎదురైనా తన దృష్టికి తీసుకువస్తే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్ 327 యూనియన్ భూపాలపల్లి అధ్యక్షులు కట్ల సదయ్య కార్యదర్శి నిమ్మల మల్లేశం డివిజన్ కార్యదర్శి జక్కు రాజేందర్ ట్రెజరర్ మచ్చ సత్యం ఇతర సంఘాల నాయకులు కార్మికులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలి

### ఎమ్మార్పీఎస్ టీఎస్ డిమాండ్



భూపాలపల్లి టౌన్ జనవరి 24 మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వం వెంటనే పారిశుద్ధ్య కార్మికులను పర్మినెంట్ చేయాలని జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య మాదిగ డిమాండ్ చేశారు బుధవారం భూపాలపల్లి మండల అధ్యక్షులు నెరుపటి అశోక్ మాదిగ అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ డప్పు,, చెప్పు వృత్తిదారులకు రూ 5 వేల-ఫించన్ ఇవ్వాలని దళిత బంధు లో గత ప్రభుత్వం ఇచ్చిన ప్రొసీడింగ్స్ ని అలాగే కొనసాగించాలని,,అంబేద్కర్ అభయ హస్తం పథకం కింద 12లక్షలు రూపాయలు ఇచ్చే ప్రణాళికలు త్వరితగతిన చేపట్టేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమం లో జయశంకర్ భూపాలపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రేణుకుంట్ల మహేష్ మాదిగ,, జిల్లా అధికార ప్రతినిధి మేకల ఓంకార్ మాదిగ,, భూపాలపల్లి నియోజకవర్గ ఇంచార్జి శీలపాక హరీష్ మాదిగ,, భూపాలపల్లి మండల ప్రధాన కార్యదర్శి పసుల కుమార్ మాదిగ,, ఉపాధ్యక్షులు పెరుక బాబు మాదిగ₹ లు పాల్గొన్నారు.

### మోడల్ పాఠశాలలో అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభం

#### పాఠశాల ప్రిన్సిపాల్ సుమన్





గణపురం జనవరి 24 మేజర్ న్యూస్ సూర్య: గణపురంమండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో వచ్చే విద్యా సంవత్సరానికి గాను 2024-25 6వ తరగతిలో 100 సీట్లకి, ఏడు నుండి పదవ తరగతి వరకు ఖాళీ సీట్లకు ఫిబ్రవరి 22వ తేదీ వరకు telanganams.cgg.gov.in ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ సుమన్ తెలియజేశారు. పాఠశాలలో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతంలోని పేద విద్యార్థిని విద్యార్థులకు ఆంగ్ల మాధ్యమంలో నాణ్యమైన విద్యతోపాటు ఉచిత మధ్యాహ్న భోజన పథకం, పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు రెండు జతల యూనిఫామ్ లు అందిస్తున్నట్లు తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన విద్యార్థుల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ విజ్ఞప్తి చేశారు.

# సంక్షేమ వసతి గృహాల్లో సమస్యలు పరిష్కరించాలి

### ఎస్ఎఫ్ఐ డిమాండ్





భూపాలపల్లి రూరల్ జనవరి 24 మేజర్ న్యూస్ సూర్య: జిల్లా వ్యాప్తంగా ఉన్న బీసీ ఎస్టీ ఎస్సీ హాస్టల్ లో తిష్ట వేసిన సమస్యలను పరిష్కరించాలని రోజు విడుదలకు హాజరు కాని వార్డెన్లపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఎస్ ఎఫ్ ఐ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుదవారం జిల్లా కేంద్రంలోని ఎస్ఎంఎస్ బాయ్స్ హాస్టల్ కమిటీ సమావేశంలో పాల్గొన్నారు.ఈ సమావేశంలో మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా సంక్షేమ వసతి గృహల మీద పర్యవేక్షణ లోపం వల్ల వసతి గృహాలకు వార్డెన్ లు రెగ్యులర్ గా హాజరు కావటం లేదన్నారు. జిల్లా కలెక్టర్ ప్రభుత్వ విద్యారంగం పై దృష్టి సారించడం లో పూర్తి నిర్లక్ష్యం గా ఉన్నారని అన్నారు. అదేవిదంగా పెండింగ్ లో ఉన్న మేస్ కస్మోటిక్ ఛార్జీలు విడుదల కావటం లేదనే పేరుతో విద్యార్థుల కి మెను ప్రకారం మేస్ అమలు చేయటం లేదని అవేదన వ్యక్తం చేశారు. వెంటనే జిల్లా అధికారులు ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కుమ్మరి కమలాకర్ హాస్టల్ కమిటీ సభ్యులు నరేష్ శ్రీకాంత్ రాజేష్ అభిరామ్ శ్రీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తంగళ్ళపల్లి రమేష్



ఎల్కతుర్తి (మేజర్ న్యూస్ సూర్య) జనవరి 24: ఎల్కతుర్తి మండలం లోని కోతుల నడుమ గ్రామంలో పలు కారణాలతో ఇటీవల మరణించిన మాట్ల లక్ష్మి, పల్లవేని బిక్షపతి భాషబత్తిని దుర్గమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు అనంతరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తంగళ్ళపల్లి రమేష్ ఆధ్వర్యంలో ముగ్గురి కుటుంబ సభ్యులకు 75 కిలోల బియ్యం పంపిణీతో పాటు ఆర్థిక సాయం అందించారు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఎల్లవేళలా మండలంలో ప్రతి ఒక్కరికి అండగా ఉంటారని సేవా కార్యక్రమాలు చేయడానికి తోసినంత ఆర్థిక సహాయానికి తోడ్పడతామని తంగళ్ళపల్లి రమేష్ తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గొర్రె మహేందర్ మాజీ వార్డ్ నెంబర్ అంబాల స్వామి యువజన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ స్థాయి నాయకులు ఎర్రోళ్ల చైతన్య కోతుల నడుమ గ్రామ సీనియర్ నాయకులు బాపురావు యాదవ సంఘం అధ్యక్షులు పల్లవేవి రాజు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎర్రోళ్ల శ్రావణ్ కుమార్ కేరాఫ్ బిగ్ బాస్ ఎర్రోళ్ల రాజేష్ ఎర్రోళ్ల రవి పల్లెబోయిన మల్లయ్య సంపత్ మాట్లా రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

